క్లుప్తంగా

నేడు, రేపు టీఎస్‌యూటీఎఫ్ ఉద్యమ తరగతులు

నల్లగొండ : పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం, ఆదివారాల్లో జిల్లా స్థాయి ఉద్యమ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాసాచారి, పెరుమాళ్ల వెంకటేశం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తరగతులకు మండలాల ప్రిన్సిపల్, ఆఫీస్ బేరర్స్ (మొదటి ఐదుగురు), జిల్లా కమిటీ సభ్యులు, వివిధ సబ్ కమిటీల కన్వీనర్లు, మండలాల్లోని ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా రెండు రోజులపాటు జరిగే జిల్లా ఉద్యమ తరగతుల్లో పాల్గొనాలన్నారు.

మైనర్ల డ్రైవింగ్‌పై పోలీసుల ప్రత్యేక డ్రైవ్


వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ విష్ణుమూర్తి

కనగల్ : మండలంలో శుక్రవారం పోలీసులు మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 16మంది మైనర్లు బైక్‌లు నడుపుతున్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ పి.విష్ణుమూర్తి పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులను, బైక్ ఓనర్లను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థినికి మంత్రి చేయూత


విద్యార్థినిని సన్మానిస్తున్న బత్తుల ఉషయ్య

నార్కట్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన యాస తితిక్ష ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 994మార్కులు సాధించింది. ఆ విద్యార్థిని ఉన్నత చదువులకు చేయూతనిస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.లక్ష 20వేలు పంపించారు. ఆ నగదును శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య విద్యార్థినిని సన్మానించి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, జెర్రిపోతుల భరత్, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, యానాల రాంరెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ప్రసాద్ తదితరులున్నారు.

అంధ విద్యార్థులకు సమ్మిళిత విద్య ప్రవేశపెట్టాలి


జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డ్వాబ్ ప్రతినిధులు

నల్లగొండ టూటౌన్ : అంధ విద్యార్థులకు సమ్మిళిత విద్యను ప్రవేశపెట్టి చట్టం చేయించాలని డ్వాబ్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం నల్లగొండకు వచ్చిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను వారు కలిసి వినతిపత్రం అందజేశారు. అంధులకు ప్రత్యేక కళాశాలలు నిర్వహించకుండా సమ్మిళిత విద్యను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అనంతరం అక్తర్‌ను మెమెంటో, శాలువాతో సత్కరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు, వెంకటేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

షమీమ్ అక్తర్‌ను కలిసిన నాయకులు

నల్లగొండ టౌన్ : రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ శుక్రవారం నల్లగొండకు వచ్చిన సందర్భంగా స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మాదిగ సంఘాల జేఏసీ చైర్మన్ కత్తుల జగన్‌కుమార్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో వంటెపాక యాదగిరి, భాషపాక హరికృష్ణ, పెరిక అంజయ్య, చింత శివరామకృష్ణ, పందుల రాజు, విరిగిప్రసాద్, కత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉరుమడ్ల పెద్దచెరువు పరిశీలన


చెరువును పరిశీలిస్తున్న జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అజయ్‌కుమార్

చిట్యాల : మండలంలోని ఉరుమడ పెద్దచెరువును, పటేల్‌కుంటను శుక్రవారం ఇరిగేషన్ జిల్లా చీఫ్ ఇంజనీర్ అజయ్‌కుమార్ పరిశీలించారు. ఉదయసముద్రం ప్రాజెక్టు నుంచి సాగునీరు పెద్దచెరువు, పటేల్‌కుంటల్లోకి వచ్చే అవకాశాలను ఆయన పరిశీలించారు. చెరువులు, కుంటలకు మరమ్మతులు చేసి నీటి నిల్వ సామర్థ్యాలపై ఐబీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉదయసముద్రం ప్రాజెక్టు డీఈ వీరలేశ్వర్, ఐబీ డీఈ సునిత, ఏఈ సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ సమస్యతో ఇక్కట్లు

- జాతీయ రహదారిపై జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు
- బస్‌స్టేషన్‌లోనికి రాని ఆర్టీసీ బస్సులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, ప్రయాణికులు

చిట్యాల : పట్టణంలో ప్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో స్థానిక బస్‌స్టేషన్ ముందు ఉన్న సర్వీస్ రోడ్డును వన్ వే లైన్‌గా మార్చారు. బస్‌స్టేషన్‌లో ఉన్న ఇన్, ఔట్ మార్గాలలో లోపలికి రావడం మాత్రమే ఉంచి బయటికి వెళ్లే దారిని మూసివేశారు. దీంతో భువనగిరి నుంచి వచ్చే బస్సులు బస్‌స్టేషన్‌లోకి వెళ్లేందుకు ఒక్క దారి గుండానే రాకపోకలు సాగిస్తున్నాయి. స్టేషన్ నుంచి భువనగిరి రోడ్డు మీదకు వచ్చే క్రమంలో మూలమలుపు వద్ద ప్రైవేట్ వాహనాలను నిలిపి ఉంచడంతో ప్రమాదకరంగా మారుతుంది. అంతేకాకుండా చిట్యాల–భువనగిరి రోడ్డుకిరువైపులా పలు పండ్ల, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు పలువురు దుకాణదారులు తమ షాపుల ముందుకు వచ్చి షామియానాలు వేసి ఉండడంతో రోడ్డు ఇరుకుగా మారి మరింత ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అంతేకాకుండా ఇదే రోడ్డుకిరువైపులా మాంసం, చేపల విక్రయాలు చేపడుతుండడంతో ప్రజలతో మరింత రద్దీగా మారుతుంది.


భువనగిరి రోడ్డులో ఆర్టీసీ బస్‌స్టేషన్ నుంచి వస్తున్న బస్సు, రోడ్డు పక్కన నిలిపిన వాహనాలు

వెంటనే బస్‌స్టేషన్‌కు ఉన్న భువనగిరి రోడ్డులో ప్రస్తుతం ఉన్న దారితో పాటు గతంలో మూసివేసిన మరో దారిని తిరిగి ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తొలగే అవకాశం ఉంది.

బస్‌స్టేషన్‌లోనికి రాని ఆర్టీసీ బస్సులు..

పట్టణంలో బస్‌స్టేషన్ ఎదురుగా విజయవాడ–హైదరాబాద్ రోడ్డుపై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతుండడంతో విజయవాడ వైపు నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు బస్‌స్టేషన్‌లోకి వచ్చే పరిస్థితి లేదు. దీంతో బస్‌స్టేషన్ ఎదురుగా రహదారిపై బస్సులను నిలుపుతున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపుకు వెళ్లే బస్సులు సర్వీస్‌రోడ్డు మీదుగా బస్‌స్టేషన్‌లోకి వచ్చే అవకాశం ఉన్నా రాకుండా నేరుగా వెళ్తున్నాయి. దీంతో బస్సుల కోసం బస్‌స్టేషన్ ఎదుట ప్రయాణికులు రోడ్డు మీదనే ఎండలో ఎదురుచూడాల్సి వస్తుంది.


చిట్యాలలో బస్‌స్టేషన్ ఎదుట నిలుపుతున్న ఆర్టీసీ బస్సు

నేడు సమావేశం..

చిట్యాల మున్సిపాలిటీలోని భువనగిరి రోడ్డులో ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకుగాను శనివారం స్థానిక కార్యాలయంలో భువనగిరి రోడ్డులో గల వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ దండు శ్రీను తెలిపారు. ఈ సమావేశానికి భువనగిరి రోడ్డులోని దుకాణ, వ్యాపారస్తులు ఉదయం 11గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.

సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుని బస్‌స్టేషన్‌లోకి బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వరంగల్ సభ చరిత్రలో నిలిచిపోనుంది

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోనుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్తానం రాజకీయ పార్టీగా ఎదగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిందన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారని అన్నారు. సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, నాయకులు గోలి వేణుమాధవ్‌రెడ్డి, బంటు మహిందర్, వంటల చేతన్, పోకల సైదులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

రామచంద్రం కుటుంబాన్ని ఆదుకుంటాం


ఆర్థికసాయం అందజేస్తున్న నరేందర్, కార్మికులు

గట్టుప్పల్ : మండల కేంద్రానికి చెందిన కిడ్నీ బాధితుడు బొల్ల రామచంద్రం కుటుంబానికి ఆదుకుంటామని దాతలు ముందుకువచ్చారు. రామచంద్రం 8నెలలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. అతడి భార్య సువర్ణ ఇద్దరు పిల్లలను సాకుతూ.. భర్తకు డయాలసిస్ చేయించుకుంటూ అప్పులు చేసి ఇప్పటి వరకు జీవనం నెటుకొచ్చింది. ఇక ఆమెకు అప్పులు పుట్టక అటు భర్తకు.. ఇటు పిల్లలకు రెండు పూటల భోజనం పెట్టలేని స్థితికి చేరింది. దీంతో ఆమె దీనగాధను శుక్రవారం సాక్షిలో 'నా భర్తను బతికించండి'అనే కథనంతో ప్రచురించారు. కథనానికి టీపీసీసీ జనరల్ సెక్రటరి పున్న కైలాస్ నేత స్పందించి రామచంద్రం కుటుంబానికి తనవంతుగా ఆర్థికంగా ఆదుకుంటానని, అదే విధంగా దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. అదే విధంగా తేరట్‌పల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు వీరమళ్ల శ్రీశైలంగౌడ్ తాను సైతం ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆ ఇద్దరు దాతలు ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో రెండు, మూడు రోజుల్లో బాధిత కుటుంబాన్ని కలిసి ఆర్థికసాయం అందజేయనున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చేనేత కార్మికుడు బొల్లు రామచంద్రం కుటుంబానికి ఆదుకునేందుకు మాస్టర్ వీవర్ గజం నరేందర్, తోటి చేనేత కార్మికులు శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. నరేందర్ రూ.20వేలు, తోటి కార్మికులు రూ.13500 నగదు అందజేశారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు జెల్ల అంజయ్య, పున్న శ్రీనివాస్, పున్న మధు, కొలను వెంకటేశం, శ్యాంప్రసాద్, చెరుపల్లి వెంకటేశం, యుగేందర్, పున్న యాదగిరి, శ్రీనివాస్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

- అదనపు ఎస్పీ రమేష్

రామగిరి(నల్లగొండ) : తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అదనపు ఎస్పీ రమేష్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో అన్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాలిటెక్నిక్, టీఎస్ఆర్‌జేసీ శిక్షణ తరగతులకు సంబంధించిన మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవితంలో ఓటమి పొందినా కుంగిపోవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ శివరాంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, అన్వి ఫౌండేషన్ చైర్మన్ ఇటికాల శ్రీకాంత్, మైత్రి అకాడమీ డైరెక్టర్ పాముల అశోక్ ముదిరాజ్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, గడ్డం భరత్, గూడ శివ, ప్రతాప్‌యాదవ్, వంశీయాదవ్, కత్తుల సతీష్, రాపోలు ప్రభాకర్, కల్లేట్ల విజయ్, వడ్లకొండ ఉదయ్, గుండెబోయిన గణేష్, దుబ్బాక సోమనాథ్, గోపాల్, శ్రీనివాస్, మెరిడియన్ డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తరుణ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రమేష్

నేడు భూ భారతిపై అవగాహన సదస్సు

కనగల్ : మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పద్మ శుక్రవారం తెలిపారు. నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరు కానున్నారని, రైతులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలన్నారు.

కేటీఆర్‌ను కలిసిన నాయకులు


కేటీఆర్‌తో నియోజకవర్గ నాయకులు

నకిరేకల్, నార్కట్‌పల్లి : నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 27న వరంగల్ జరిగే సభకు నియోజవర్గంలోని కార్యకర్తలను అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కేటీఆర్ సూచించినట్లు వారు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, కట్టంగూర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, పార్టీ కట్టంగూర్ మండల మాజీ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ మాజీ పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, కేతేపల్లి మండలం కాసనగోడు మాజీ సర్పంచ్ చల్ల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి

గట్టుప్పల్ : మండల కేంద్రంలో ఈ నెల 30న జరిగే అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఉధృత పోరాటాలు చేయాలన్నారు. పాలకులు మారినా ప్రజా సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందజేయాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, బొట్టు శివకుమార్, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, రాములు, కృష్ణ, శ్రీశైలం, నర్సింహ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

సహకార వారోత్సవాలపై రైతులకు అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

తిప్పర్తి : అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ అధికారులు పాల్గొని మాట్లాడారు. రైతులు సహకార సంఘంలో సభ్యులుగా చేరి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. రైతులకు సహకార సంఘం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచడంతో పాటుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అన్ని రకాలుగా సబ్సిడీపై అందజేస్తుందన్నారు. సంఘంలో అత్యధికంగా రైతులు పాల్గొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో డీసీఓ పాత్యానాయక్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, సీఈఓ భిక్షమయ్య రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

నల్లగొండ టూటౌన్ : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో ఆ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పానగల్ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మందడి సైదిరెడ్డి, భువనగిరి దేవేందర్, అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేష్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్ జాఫర్, జమాల్ ఖాద్రీ, మెరుగు గోపి, దండంపల్లి సత్తన్న, సూర మహేష్, రంజిత్, వింజమూరు లక్ష్మణ్, పెరికే యాదయ్య, కంకణాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఎస్సీ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం


సమావేశంలో మాట్లాడుతున్న కత్తుల జగన్

నల్లగొండ టౌన్ : నల్లగొండ నియోజకవర్గంలోని ఎస్సీ నిరుపేద కుటుంబాల్లో బాధాకరమైన సంఘటనలు జరిగినప్పుడు వారికి తాము అండగా ఉంటామని అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన సేవా సంఘం, మాదిగ సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కత్తుల జగన్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సంఘం సలహాదారుడిగా కత్తుల సంజీవ, పెరిక సంహిత రాణి, పెరిక ఉమామహేశ్వర్, కత్తుల రాంబాబు, రాష్ట్ర కన్వీనర్‌గా పెరిక కరణ్‌జయరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కత్తుల షణ్ముఖకుమార్, అధ్యక్షుడిగా కత్తుల జగన్‌కుమార్, మహిళా అధ్యక్షురాలిగా దుబ్బ రూప, కోశాధికారిగా చింత శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులుగా కత్తుల తులసిదాస్, వంటపాక యాదగిరి, మైనం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కందుల లక్ష్మయ్య, కార్యదర్శులుగా పెరిక అంజయ్య, మైనం భూశయ్య, కొప్పోలు అశోక్, సహాయ కార్యదర్శులుగా బొజ్జ నర్సింహ, మల్లేపల్లి రాంబాబు, నాగరాజు, ఎర్రోల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అదే విధంగా పట్టణ, మండల కమిటీలను ఎన్నుకున్నారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీలు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఎల్‌ఓసీ పత్రాలు అందజేశారు. నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన బైరోజు మహాలక్ష్మికి రూ.2లక్షలు, నెమ్మాని గ్రామానికి చెందిన ఓర్సు పల్లయ్యకు రూ.5లక్షలు ఆయన అందజేశారు.

సభను విజయవంతం చేయాలి

చిట్యాల : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి, యువజన విభాగం జిల్లా నాయకుడు కందాటి రమేష్‌రెడ్డి శుక్రవారం కోరారు. సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తెలంగాణవాదులంతా అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు.

కొనసాగుతున్న ఇళ్ల సర్వే

చండూరు : మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. శుక్రవారం 3వరోజు మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో ఎంపీడీఓ యాదగిరి, గుంద్రపెల్లిలో ఎంపీఓ మాధవరెడ్డి, పుల్లెంలలో ఎంఏఓ రేణుక సర్వే చేపట్టారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్థానికంగా అందజేశారు. గ్రామానికి చెందిన పాకాల రాములమ్మకు రూ.40వేలు, పెండెం సంధ్యకు రూ.33వేల చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పల్లపు బుద్ధుడు, పట్ల జనార్దన్, జనపాల శ్రీను, పాకాల దినేష్, మర్రి రమేష్, ఉయ్యాల నరేష్, పోలగోని శంకర్, బాలరాజు పాల్గొన్నారు.

మే డేను ఘనంగా నిర్వహించాలి

నల్లగొండ టౌన్ : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వాడవాడల్లో ఎర్రజెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హాషం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. పాలకులు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి మరో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో ఎండీ.సలీం, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్‌రెడ్డి, గాదె నరసింహ, గుండాల నరేష్, ఊట్కూరి మధుసూదన్‌చారి, సైదాచారి, అవుట రవీందర్, రామచంద్రయ్య, రాము, కార్తీక్, సర్దార్ అలి, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ హాషం

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ : అవినీతికి పాల్పడిన గ్రామపంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు గురువారం వాడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యాన్ని పట్టించుకోవడం లేదని, కలుషిత తాగునీరు వస్తున్నా చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్యదర్శిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



నల్లగొండ : కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు


నల్లగొండ : విశ్వహిందూ ఆధ్వర్యంలో పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం

నల్లగొండ : కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజశేఖర్‌రెడ్డి, పెరుమాళ్ల వెంకటేశం, గేర నరసింహ, రమాదేవి, నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదులు, మురళయ్య, ప్రసాద్, మధుసూదన్, రాజశేఖర్, యాదగిరిరెడ్డి, భానుప్రకాష్, వెంకటరెడ్డి, రమణ, సంధ్య, సంతోష తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం రాత్రి పట్టణంలో టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తాటి పాముల నర్సింహామూర్తి, కె.శ్రీనివాస్, రాకేష్‌కుమార్, రవికుమార్, జయసాగర్, శ్రీలత, సునీత, నగేష్, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నల్లగొండ : కశ్మీర్‌లోని పహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అబ్బగోని రమేష్‌గౌడ్, జూకురి రమేష్, వంగూరు లక్ష్మయ్య, గోపగాని మాధవి, దుబ్బ రూప, భాగ్య పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో..

నల్లగొండ : కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ స్థానిక ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు శ్రీమన్నారాయణ, పున్న రామకృష్ణ, లక్ష్మణ్, గుమ్మడవల్లి శ్రీను, శ్రీదేవి పాల్గొన్నారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

నార్కట్‌పల్లి : కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పలువురు నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రజలు స్వచ్ఛందంగా కలిసి మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు.


నల్లగొండ : కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు


నకిరేకల్ : టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ..

27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

మర్రిగూడ : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ లో 6నుంచి 10వతరగతిల్లో 2025– 26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 27న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి శుక్రవారం తెలిపారు. 6వ తరగతిలో మొత్తం సీట్లకు, మిగిలిన తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు గాను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోని వారు ఈ నెల 26వరకు ఆఫ్‌లైన్ విధానంలో పాఠశాలలో దరఖాస్తులు అందించాలని సూచించారు. 6వ తరగతి ప్రవేశపరీక్ష ఈ నెల 27న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, 7–10వ తరగతిలో ప్రవేశపరీక్ష మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షా సమయానికి 45నిమిషాల ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

కులాంతర వివాహాలు కులరహిత సమాజ స్థాపనకు బాటలు

నల్లగొండ టౌన్ : కులాంతర వివాహాలు కులరహిత సమాజ స్థాపనకు బాటలు వేస్తాయని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన వంగూరి హరీష్‌నాయక్–మౌనిక కులాంతర వివాహానికి ఆయన హాజరై మాట్లాడారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వివాహ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గాదె నర్సింహ, బొట్టు శివకుమార్, బొల్లు రవీందర్, వంగూరి యాదయ్య, వెంకటమ్మ, కూతురు రఘుపతి, జ్యోతి, వేణు, వర్మ, ఈశ్వర్, శివ తదితరులు పాల్గొన్నారు.